RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 22 పేజీలు: 04 ఆదివారం 06 జూలై 2025

## ప్రతీ ఏటా రూ.20 వేల కోట్లు రుణాలు



మన సాక్షి గొంతుక డెస్క్ సాధికారతలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్‌గా నిలవాలని...దేశం అంతా తెలంగాణ రాష్ట్రానికి వచ్చి చూసేలా ప్రభుత్వ అందిస్తున్న ప్రోత్సాహాన్ని మహిళా సంఘాలు అందిపుచ్చుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మహిళలను మహారాణులుగా గౌరవించుకోవాలని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు పోతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళా సంఘాలు లాభాలు ఆర్జించి వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకొని బాగా ఎదగాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలను ప్రోత్సహిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వివరించారు.రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందులో భాగంగా మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించాం. ప్రతి ఏటా 20 వేల కోట్లకు తగ్గకుండా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.

## మహిళా నిరసనలకు చెక్ పెట్టే 'స్వాట్'



మన సాక్షి గొంతుక డెస్క్ హైదరాబాద్‌లో ర్యాలీలు, నిరసనలు, ధర్నాలు వంటి కార్యక్రమాల్లో మహిళల నిరసన కారులను ఎదుర్కొనడానికి, ప్రత్యేకంగా మహిళా పోలీసుల బృందాన్ని ఏర్పాటు చేశారు.ఈ టీం పండుగలు, బహిరంగ సభలు, సమావేశాలలో మహిళల భద్రత కోసం పని చేస్తుందని అధికారులు తెలిపారు.

## సొంత పార్టీ నేతలకు బీజేపీ చీఫ్ వార్నింగ్



మన సాక్షి గొంతుక డెస్క్ బీజేపీ విధానాలు, నిర్ణయాలు నచ్చక ఎవరు పార్టీని వీడినా నష్టం లేదని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు అన్నారు. ఈ వ్యాఖ్యలు ఆయన పరోక్షంగా రాజాసింగ్ని ఉద్దేశించి అన్నట్లు తెలుస్తోంది. గోషామహల్ ఎమ్మెల్యే రాజీనామా ఇచ్చిన విషయం తెలిసిందే. పార్టీని నమ్ముకున్నవారిని బీజేపీ ఎప్పుడూ మోసం చేయదని, అందుకు తానే ఉదాహరణ అని చెప్పారు. పార్టీ అభివృద్ధికి పని చేసిన వారందరికీ అవకాశాలు వస్తాయన్నారు. అంతకుముందు ఆయన చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కేంద్రం నుంచి వస్తున్న యూరియా రైతులకు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తోందని ఆయన అన్నారు.



## ఒక్కటైన ఉద్ధవ్, రాజ్ ఠాక్రే.

మన సాక్షి గొంతుక డెస్క్ మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రేలు మళ్లీ కలుసుకున్నారు.దాదాపుగా 20ఏళ్ల తర్వాత ఇద్దరు నేతలు ఒకే వేదికపై కలుసుకున్నారు. మహారాష్ట్రలో త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను ఉప సంహరించుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడంతో అది ప్రతిపక్షాల విజయంగా పేర్కొంటూ ముంబై వేదికగా వాయిస్ ఆఫ్ మరాఠా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో శివసేన యుబిటి నేత ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన రాజ్ ఠాక్రేలు కుటుంబసమేతంగా పాల్గొన్నారు.




## మొట్టమొదటి స్టీల్ స్లాగ్ రోడ్డు ప్రారంభం

మన సాక్షి గొంతుక డెస్క్ వెలువడే వ్యర్థాలను ఉపయోగించి అదానీ పోర్ట్స్ సంస్థ అద్భుతం చేసింది. ప్రపంచంలోనే మొట్టమొదటి స్టీల్ స్లాగ్ రోడ్డును ప్రారంభించింది.పారిశ్రామిక వ్యర్థాలను ఉపయోగించి ఈ ఘనత సాధించింది అదానీ సంస్థ. హజీరా పోర్టులో 1.1 కిలోమీటర్ల మేర ఈ రోడ్డును నిర్మించింది.అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ అద్భుతం చేసింది. పారిశ్రామిక వ్యర్థాలను ఉపయోగించి రీసైక్లింగ్ విధానంలో హజీరా పోర్టులో ప్రపంచంలోనే మొట్టమొదటి స్టీల్ స్లాగ్ రోడ్డును ప్రారంభించింది.

## నేను చర్చకు సిద్ధం

### రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్




మన సాక్షి గొంతుక డెస్క్ మాట మీద నిలబడే వ్యక్తివే అయితే.. చర్చిద్దాం రా' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రతి సవాల్ విసిరారు. 'ఈ నెల 8న ఉదయం 11 గంటలకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో చర్చ పెడదాం.. మేము 10-15 మంది శాసనసభ్యులు, సీనియర్ నాయకులం వస్తం.. దూద్‌కా దూద్.. పానీకా పానీ తేల్చుదాం.. డెడ్‌లైన్.. 72 గంటలు విధిస్తున్న.. రండి' అని సవాల్ చేశారు. రేవంత్ సొంతూరు కొండారెడ్డిపల్లి, నీ నియోజకవర్గం కొడంగల్ లేదంటే కేసీఆర్ సొంతూరు చింతమడక, ఆయన నియోజకవర్గం గజ్వేల్ లేదంటే హైదరాబాద్ నడిబొడ్డున అంబేద్కర్ కాడా పెడుతవా? అసెంబ్లీలో పెడుతవా? చర్చకు రెడీగా ఉన్నం.. ఊరు నీ ఇష్టం..ప్లేసు నీ ఇష్టం..డేట్ నీ ఇష్టం..అంతా నీ ఇష్టం' అని కేటీఆర్ సూచించారు.



## నేటి నుంచి వన మహోత్సవం..

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న వనమహోత్సవం నేటి నుంచి మొదలు కానున్నది. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ లో అధికారికంగాప్రారంభించనున్నారు.వనమహోత్సవానికి అటవీశాఖ అధికారులు నెల రోజుల నుంచి తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఇతర డిపార్టుమెంట్ల (శాఖల) ఉన్నతాధికారుల సమన్వయంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తిచేయాలని ప్రణాళికలు రూపొందించారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో మొక్కలు నాటే నాటేందుకు సిద్ధమైయ్యారు. ఈ ఏడాదిలో వనమహోత్సవంలో రాష్ట్ర వ్యాప్తంగా 18.02 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత

మన సాక్షి గొంతుక ప్రతినిధిముస్తాబాద్ మండల్ పోతుగల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అనమేని రాజు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా వచ్చిన 50,000 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా ఎన్నారై అధ్యక్షులు తోట ధర్మేందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## మున్సిపల్ కమిషనర్ ఎంఆర్వో ను కలిసిన వికలాంగుల సంఘా నాయకులు..

ఖిల్లా ఘనపూర్ మండల్ జులై 05(మన సాక్షి గొంతు క ):వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెదక్ తహసిల్దార్ మరియు మెదక్ మున్సిపాలిటీ కమిషనర్ లకు వినతి పత్రం ఇవడం జరిగింది.పెండింగ్ పెన్షన్లు మజూరు చేయాలని,వికలాంగుల కార్పొరేషన్ బలోపేతం చేసి, టీసీపీసీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనిస్థానిక సంస్థలలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ అసెంబ్లీ లో చట్టం చేయాలని,ఎమ్మార్వో ఆఫీసు వద్ద ర్యాంపు నిర్మించాలని,కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమలోజిల్లా ఉపాధ్యక్షుడు టి.యాదగిరి, మెదక్టౌన్ అధ్యక్షురాలు శ్రీదేవి,కార్యదర్శి మున్నాభాయ్, ఉపాధ్యక్షులువెంకట్, పెంటోజి, నరేష్ . మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# వృద్ధాశ్రమంలో పండ్లు భోజనం పంపిణీ



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు అక్కగారైన లేళ్ల మోనా కుమారి కుమారుడు లేళ్ల కార్తీక్ జన్మదినం సందర్భంగా రాయన్నపేట గ్రామంలోని బీసీ ఎస్సీ అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలతో కేక్ కట్ చేయించి చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగినది మరియు బోనకల్ మండల కేంద్రంలోని వృద్ధాశ్రమం నందు వృద్ధులకు మరియు వికలాంగులకు భోజనము మరియు పండ్లు ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో బోనకల్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మారాపాక ప్రేమ్ కుమార్,బోనకల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చావా నాగేశ్వరరావు,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు చింతకాయల సతీష్ మరియు మందా సురేంద్ర కుమార్ పాల్గొన్నారు.అన్నదానం ఏర్పాటు చేసిన కార్తీక్ బాబుకు వృద్ధులు మరియు వికలాంగులు ధన్యవాదములు తెలియజేశారు.

## సిటీకేబుల్ రిపోర్టర్ రాకేష్‌కు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పరామర్శ

తండ్రి మరణవార్త తెలుసుకుని ఇంటికి వెళ్లి సానుభూతి తెలిపిన మాజీ ఎమ్మెల్యే



షాద్‌నగర్, జూలై 5 (మన సాక్షి గొంతుక):ఇటీవల తండ్రిని కోల్పోయిన సిటీకేబుల్ రిపోర్టర్ రాకేష్ ను మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా రాకేష్ తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్, ఇతర స్థానిక నేతలు పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే అంజయ్య మాట్లాడుతూ ఒక తండ్రి కోల్పోవడం కుటుంబానికి తీరని లోటు. రాకేష్ కుటుంబానికి ఈ విషాద సమయంలో మా మద్దతు ఉంటుంది," అని తెలిపారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

మన సాక్షి గొంతుక/మల్యాల చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశానుసారం మల్యాల మండల కేంద్ర రైతు వేదికలో, మండలంలోని పలు గ్రామాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.దాదాపు 35 మందికి 7 లక్షల 18 వేల రూపాయల విలువ గల చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి , వెల్మ లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మల్లయ్య,ఎండి ఇమామ్, బుచ్చిరెడ్డి, గుర్రం వెంకన్న, ఇట్టి రెడ్డి అంజిరెడ్డి, నక్కా అనిల్ , బివి రమణ, బండి రవి , కర్ణాకర్, శంకర్ ,కోరే రెడ్డి,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## భాగం ఫౌండేషన్ ఆర్థిక సాయం

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ఇటీవల తాటి చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు కిందపడి మరణించిన గీత కార్మికుడి కుటుంబానికి భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ శనివారం 5వేలు రూపాయల ఆర్థిక సాయమందించారు. మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన మంద రాములు ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి కిందపడి మరణించిన ఘటన విధితమే. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఆర్థిక సాయమందించిన అనంతరం ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ మాట్లాడుతూ మృతుడి కుటుంబంలోని చిన్నారుల చదువుల అవసరాల నిమిత్తం సహాయ సహకారాలు అందిస్తామన్నారు.మరికొందరు దాతలు ముందుకొచ్చి ఈ కుటుంబంలోని చిన్నారుల చదువుకు భరోసానివ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో భాగం సేవా ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ని కలిసిన రావినూతల సొసైటీ చైర్మన్ మైనేని నారాయణ

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్రావినూతల గ్రామ అభివృద్ధి కొరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు రావినూతల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.సిసి రోడ్లు మరియు బడి తండా దుద్దుకూరి ముత్యాలమ్మ గుడి వరకు బీటి రోడ్డు.గ్రామం నుంచి వివిధ గ్రామాలకు వెళ్లే లింకురోడ్లు వాటిపై వినతిపత్రం అందించారు.గ్రామంలో పలు సమస్యలను రావినూతల సొసైటీ చైర్మన్ మైనేని నారాయణ ఆద్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లారు.దీనిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందిస్తూ గ్రామ అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టికుండ రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరి రవి,జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ జానీ పాషా,బోనకల్ మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్ కే బడే,ఇందిరమ్మ కమిటీ మెంబర్ బంధం సైదులు,సొసైటీ డైరెక్టర్ జోనబోయిన గోవిందు, తదితరులు ఉన్నారు.



## వనపర్తి మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని సన్మానించి పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు...

ఖిల్లా ఘనపూర్ మండల్. జులై 05 (మన సాక్షి గొంతుక ): వనపర్తి పట్టణ కేంద్రంలో మార్కెట్ కమిటీ పాలకవర్గం సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి మార్కెట్ డైరెక్టర్లను సంవత్సరకాలం వారి పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకొని మార్కెట్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తూ రైతుల నుండి మన్ననలు పొందుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి కి ఎ మ్మెల్యే మెగా రెడ్డి కి మంచి పేరును తీసుకొస్తూ భవిష్యత్తులో మంచి పనులు చేస్తూ రైతులకు సేవలు అందిస్తూ ఉండాలని ఆశిస్తూ పాలకవర్గాన్ని శాలువాల తో సన్మానించడం జరిగింది...ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు కారపాకుల వెంకట్ రాములు యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యాపర్ల రామ్ రెడ్డి,యుగంధర్ రెడ్డి,గుమ్మడం వెంకట్ రామ్ రెడ్డి,గుమ్మడం హరి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కార్మిక సంఘాలు జులై 9న తలపెట్టిన ఒక్కరోజు సమ్మెకు దూరంగా ఉండాలి

### మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 05. కార్మిక సంఘాలు జూలై 9న తలపెట్టిన ఒకరోజు సమ్మెకు దూరంగా ఉండాలని మందమర్రి జిఎం జి. దేవేందర్ శనివారం ఒక ప్రకటనలో కోరారు.ప్రతి ఒక్క ఉద్యోగి విధులకు హాజరుకావాలని లక్ష్యసాధనలో సహకరించాలని అన్నారు. కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో జులై 9న ఒకరోజు సమ్మెకు పిలుపునిస్తూ సింగరేణి కార్మికులు కూడా దీనిలో పాల్గొనాలని పిలుపునిచ్చాయి. కానీ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధించినవి కావు, సింగరేణి యాజమాన్యం తీర్చగలిగినవి కూడా కావు, సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం కలదు. అటువంటప్పుడు మన కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం ఉందా? ఆలోచించండి.!వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి ఓవర్ బర్డెన్ తొలగింపులో కొంత వెనుకబడి ఉన్నాము. ఈ జులై, ఆగష్టు నెలల్లో వర్షాల ప్రభావం వల్ల ఓపెన్ కాస్ట్ మైన్లలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలుగుతుందన్న విషయం మీకు తెలిసిందే. ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతీ రోజు సాధించే ఉత్పత్తి కూడా ఎంతో తోడ్పాటునందిస్తుంది. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి మనం నిర్దేశించిన ఉత్పత్తి సాధిస్తూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందిఒక్కరోజు సమ్మె చేస్తే....కంపెనీకి కలిగే ఉత్పత్తి నష్టం విలువ – సుమారు రూ.76 కోట్లుకార్మికులు కోల్పోయే వేతనాలు – సుమారు రూ.13.07 కోటుఒక్క రోజు ఉత్పత్తి నష్టం –1.92 లక్షల టన్నులుగత ఆర్థిక సంవత్సరం 2024–23లో 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 65.27 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిగినది. లాభాల బోనస్, పిఎల్అర్ బోనస్లు ఉద్యోగులకు చెల్లించడం జరుగుతున్నది. వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలు చేయడం జరుగుతున్నది.ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు (జులై 1వ తేదీ) మనం 16.26 మిలియన్ టన్నుల బొగ్గు లక్ష్యానికి గాను 16,10 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించాం. మిగిలిన 1.64 లక్షల టన్నుల లక్ష్య సాధనకై ప్రతిరోజు శ్రమించాల్సి ఉంది.ఈ ఆర్థిక సంవత్సర(2025–26) ఉత్పత్తి లక్ష్యమైన 72 మిలియన్ టన్నులకు గాను జులై 1వ తేదీ వరకు 22.4% మాత్రమే ఉత్పత్తి సాధించాం.కనుక జులై 9వ తేదీన తలపెట్టిన సమ్మెకు దూరంగా ఉండి, విధులు నిర్వహించాల్సిందిగా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నిరూపించిన శ్రీవర్షిత



మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి మంద అశోక్ఉత్తమ బోధనతోపాటు దిశా నిర్దేశం చేసే ఉపాధ్యాయుల సారధ్యంలో చక్కటి క్రమశిక్షణతో పట్టుదలతో శ్రమించి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మధిర మండల ఖమ్మం జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఫలితాలతో పాటు తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిలిచే ట్రిపుల్ ఐటీ బాసర లో సీటు సాధించిన విద్యార్థిని కుమారి ఏసుపోగు శ్రీవర్షిత పాఠశాలలో చదువుతున్న మిగతా విద్యార్థులకు సైతం ఆదర్శంగా నిలుస్తోంది.ప్రతిభకు పేదరికం అడ్డు కాదని ఆత్మవిశ్వాసంతో ఉపాధ్యాయుల మార్గ నిర్దేశకత్వంలో క్రమశిక్షణతో దేన్నైనా సాధించవచ్చని శ్రీవర్షిత నిరూపించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడుపల్లి అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శ్రీమతి వేమిరెడ్డి నాగలక్ష్మి గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు శ్రీవర్షితను తనను ప్రోత్సహించిన తల్లిదండ్రులు పిచ్చయ్య,శ్రావణి లను ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్తులో కూడా ఇదే ఒరవడితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శ్రీవర్షితను అందరూ దీవించారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 06 జూలై 2025

# పేదల కళ్లకు వెలుగు పంచుతున్న
# సుంకిరెడ్డి సేవా కార్యక్రమం

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సీనియర్ జడ్జి శ్రీమతి శ్రీదేవి

### ఒకే రోజులో 800 మందికి పైగా సేవలు౫% 35 మందికి శస్త్రచికిత్సల ఎంపిక





కల్వకుర్తి, జూలై 5 (మన సాక్షి గొంతుక – రాజమోని రవీందర్ గౌడ్): పేదలకు కళ్లలో వెలుగు నింపే మహత్తర కర్తవ్యాన్ని ముందుండి నిర్వహిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం కల్వకుర్తిలో ఏర్పాటు అయ్యింది. పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో శనివారం జరిగిన ఈ శిబిరాన్ని కల్వకుర్తి కోర్టు సీనియర్ జడ్జి శ్రీమతి శ్రీదేవి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం శిబిరాన్ని తిలకించిన ఆమె, వైద్యుల నిర్వహణ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "సమాజానికి సేవ చేయాలనే తపనతో సుంకిరెడ్డి, %ట% చేపడుతున్న ఈ విధమైన కార్యక్రమాలు ప్రశంసనీయమైనవి. చూపు కోల్పోయిన వారికి దానిని తిరిగి ఇవ్వాలనే సంకల్పంతో వారు చేస్తున్న కృషి అనుకరణీయమైంది" అని పేర్కొన్నారు. వైద్యనిపుణుడు డాక్టర్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, "కంటి శస్త్రచికిత్స అవసరమైనవారిని గుర్తించి ఉచితంగా చికిత్స అందించడమంటే నిజమైన సేవ. ఈ శిబిరం ద్వారా పెద్ద సంఖ్యలో లబ్ధిదారులకు ఉపయోగపడటం అభినందనీయం" అని అన్నారుశిబిర విశేషాలుమొత్తం 800 మందికి పైగా హాజరు600 మందికి కంటి పరీక్షల శు క్లాల కోసం 35 మందికి శస్త్రచికిత్సల ఎంపిక 300 మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ 'నియోజకవర్గంలోని కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి పేదవానికీ మెరుగైన



సేవలందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశాం. కళ్లలో వెలుగు చేరే వరకు మా సేవా కార్యక్రమాలు ఆగవు. మద్దతు అందించిన డాక్టర్ దామోదర్ రెడ్డి, శ్రీమతి శ్రీదేవి మేడంకు కృతజ్ఞతలు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పవన్ కుమార్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీసీ బాలరాజు, యువజన నాయకులు పర్శపాకుల రమేష్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, పలువురు యువత, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





# త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి
# ఉత్సవాలు,అమ్మవారికి హోమం


మన సాక్షి గొంతుక కోరుట్ల జులై 05: కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వారాహి మాతకు శుక్రవారం రాత్రి అమ్మవారి సన్నిధిలో లక్ష్మీ గణపతి, చండీ, వారాహి రుద్ర హోమం నిర్వహించారు. వారాహి నవరాత్రులు ఆషాఢ మాసంలో ( జూన్ 26 నుండి జూలై 4 వరకు నవరాత్రులు నిర్వహిస్తామని జూలై 5 నాడు వారాహి మాత నిమజ్జనం జరుగుతుంది ) తొమ్మిది రోజుల పాటు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని ఈ సమయంలో వారాహి దేవిని పూజించడం ద్వారా భక్తులు శత్రువుల నుండి రక్షణ పొందుతారని, కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు.

ఈ సందర్భంగా గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్,ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ లు మాట్లాడుతూ వారాహి నవరాత్రుల ప్రత్యేకత ఏంటంటే శత్రువుల నుండి రక్షణ వారాహి దేవిని పూజించడం ద్వారా శత్రువుల నుండి దుష్ట శక్తుల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు నమ్ముతారు. వారాహి దేవి అనుగ్రహంతో భక్తుల కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారు. ఆషాఢ మాసంలో వచ్చే ఈ నవరాత్రులు గుప్త నవరాత్రులలో భాగంగా జరుపుకుంటారని తెలిపారు. గత మూడు సంవత్సరాల నుండి వారాహి దేవి నవరాత్రులు జరుపుతున్నామని, కానీ ఈ సంవత్సరం నుండి ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహం పెట్టి వారాహి పూజలు జరుగుతున్నాయని వారు తెలిపారు. వారాహి మాత నవరాత్రులు జరుపుకోవడం కోరుట్ల పట్టణంలో ఇదే మొదటిసారి అని ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారని వారు పేర్కొన్నారు. దసరా నవరాత్రులకు,వారాహి నవరాత్రులకు తేడా ఉంటుందని వారాహి నవరాత్రులను గుప్త నవరాత్రులు అంటారని,ఈ మాతకు రాత్రి వేళ పూజిస్తారని, వారాహి మాతకు రాత్రి వేళలో ధూపం,దీపం,నైవేద్యం అభిషేకం హోమం ఉంటాయని,సూర్యాస్త సమయములో పూజ కార్యక్రమాలు జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్ మండలి సభ్యులు సంకు అశోక్, కటుకం గంగారాం,చింతకింది సత్యనారాయణ,కార్తీక్, ప్రవీణ్,రాము,కళ్యాణ్,వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న
# ఆర్.ఎం.పి పి.ఎం.పి ల పై చర్యలు తీసుకోవాలి




మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 05. రామకృష్ణాపూర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు వనం సత్యనారాయణ శనివారం మాట్లాడుతూ... పట్టణం లోని ఆర్ ఎంపీ డాక్టర్ లు హద్దు అదుపు లేకుండా స్వంతగా పరీక్షలు నిర్వహిస్తూ ఇష్టారీతిన వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. దీనికి తోడూ జిల్లా వైద్య అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన వారు ఇష్టారీతిన వైద్యం చేస్తూ వారికి నచ్చిన పద్ధతిలో వారు వారు లేకుంటే వారి వద్ద వున్న అటెండర్స్ కూడా వైద్యం చేస్తున్నారన్నారు. శుక్రవారం గొల్లపల్లి శ్రీనాథ చారి రామకృష్ణపూర్ కాకతీయ కాలనీకి చెందిన వ్యక్తికి భగత్ సింగ్ నగర్ కు చెందిన ఆర్ ఎంపీ డాక్టర్ ఇంజెక్షన్ ఇచ్చిన తర్వాత కొద్దీ సేపటికి మరణించటం జరిగినదని కుటుంబ సభ్యులు రామకృష్ణపూర్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందన్నారు. అతని మీద పిర్యాదు చేసిన ఎలాంటి కేసు నమోదు కాలేదన్నారు. పోలీసులు వారు ఇప్పటికైన కేసు నమోదు చేసి ఆర్.ఎం.పి పి.ఎం.పి డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై తెలంగాణ మెడికల్ అధికారులకు పిర్యాదు చేయడం జరుగుతుందని ఆర్ ఎంపీ డాక్టర్ తో పాటు మెడికల్ షాప్ పైన కూడా పిర్యాదు చేయడం జరుగుతుందని, మెడికల్ షాప్ వాళ్ళు కూడా ఫార్మసీ సర్టికేట్ ఉన్న వారు కాకుండా వేరే వారు ఉండి షాప్ లు నిర్వహించడం జరుగుతుంద న్నారు.ఒక పక్క బాధితుడు మరణించి దుఃఖం లో ఉంటే బాధితుల పక్షాన నిలబడవలసిన కొంత మంది నాయకులు ఆర్.ఎం.పి పక్షాన నిలబడి అతనికి మద్దతు ఇస్తూ 2లక్షలకు సెటిల్ మెంట్ చేసి కేసు నమోదు కాకుండా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నదన్నారు. ఇంత దారుణంగా ఒక పక్క కుటుంబం దుఃఖం లో ఉంటే ప్రాణానికి 2లక్షల విలువ కట్టడం అనేది చాలా దురదృష్టకరమన్నారు. ఇప్పటికైన పోలీసులు వైద్య అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలబడి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు నక్క వెంకటస్వామి, కాదండి సాంబయ్య, మిట్ట పెల్లి ఫౌల్ ,మామిడి గోపి ,సీపీఐ నాయకులు పోలవేని చందర్, ఎగుడ మొండి తదితరులు పాల్గొన్నారు.






# భాషా సంస్కృతి క శాఖ అడ్వాయిజరి కమిటీ లో
# వికలాంగులకు స్థానం కల్పించాలి....

ఖిల్లా ఘనపూర్ మండల్. జులై 05(మనసాక్షి గొంతు క :)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 28న20 మంది సభ్యులతో ఏర్పాటు చేసిన బాషా సంస్కృతి క శాఖ అడ్వాయిజరి కమిటీ లో ఒక్క వికలాంగునికి స్థానం కల్పించలేదని తప్పకుండ స్థానం కల్పించాలని భాషా సంస్కృతి క సంచాలకుడు మామిడి హరికృష్ణ కు తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఎం డీ సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి పంపిస్తానని చెప్పడం జరిగింది ఎం డీ ని కలిసి న వారిలో తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ గుత్తికొండ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరుగు శివ కృష్ణ శ్రీనివాస రెడ్డి ఉన్నారు.


# పెండింగ్ పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి
# ఎన్పీఆర్డీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న డిమాండ్



షాద్‌నగర్, జూలై 5 (మన సాక్షి గొంతుక): వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న చేయూత పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని ఎన్పీఆర్డీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న డిమాండ్ చేశారు. శుక్రవారం ఫరూక్‌నగర్, కొందుర్గు, చౌదర్‌గూడ మండల తహసీల్దార్లకు వికలాంగుల సమస్యల పరిష్కారానికి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 43 లక్షల మందికి పైగా వికలాంగులు ఉన్నారు. వీరిలో దాదాపు 25 లక్షల మంది చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వం నిర్వాకంతో వికలాంగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరి కోసం ప్రత్యేక దృష్టి సారించాలి," అని తెలిపారు. ఎన్పీఆర్డీ డిమాండ్లు: పెండింగ్‌లో ఉన్న చేయూత పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలి. వికలాంగుల కార్పొరేషన్‌ను బలోపేతం చేయాలి. ప్రతి జిల్లాలో టీసీపీసీ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల్లో సవరణలు చేసి వికలాంగులకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించాలి. తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో అమలులో ఉన్న ప్రత్యేక చట్టాలను తెలంగాణలో కూడా తీసుకురావాలిలివినతిపత్రాలు అందజేసిన అధికారులు:లి ఫరూక్‌నగర్ డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ కుమార్,కొందుర్గు డిప్యూటీ తహసీల్దార్ రాకేష్,చౌదర్‌గూడ జూనియర్ అసిస్టెంట్ సౌందర్య. ఈ కార్యక్రమంలో ఎన్పీఆర్డీ నాయకులు హెచ్. నెహ్రూ, సత్యమ్మ, మురళీధర్ రెడ్డి, అంజయ్య, వసంత, నాగారం యాదయ్య, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్షత్రియ
# సమాజ్ ప్రమాణ స్వీకార వేడుక

## ...... క్షత్రియ సమాజ్ సంఘ అభివృద్ధికి కృషి చేస్తా.




మన సాక్షి గొంతుక కోరుట్ల జూలై 05 : కోరుట్ల పట్టణంలోని సోమవంశ సహసర్జన క్షత్రియ సమాజ్ ( పట్కారి ) సంఘ కార్యాలయంలో నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. కాగా సోమ వంశ సహసర్జన క్షత్రియ సమాజ్ సంఘం అధ్యక్షుడిగా ధోండి నందలాల్,ప్రధాన కార్యదర్శిగా శికారి గోపికృష్ణ కోశాధికారిగా జమన్ జ్యోతి రాజేంద్రప్రసాద్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన సభ్యులకు సంఘ సభ్యులు శాలువతో ఆత్మీయ సన్మానం చేసి అభినందనలు తెలిపారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కి మీ అందరి సహాయ సహకారాలతో నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు శికారి విశ్వనాథం , శికారి విజయ్, గంటెడి శ్రీనివాస్ జమన్ జ్యోతి శ్రీనివాస్ బచ్చావల సంజీవ్ బదాం పురుషోత్తం,చాప్ల లక్ష్మీనారాయణ,బచ్చువాల కిషన్,గంగా మోహన్ బచ్చువాల శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు .

# నానో యూరియా వాడకంపై క్షేత్ర ప్రదర్శన



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర మధిర గ్రామంలో నానో యూరియా క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది.దీనిలో భాగంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నానో యూరియా వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని మరియు నానో యూరియా వాడకం వలన ఖర్చు తక్కువగాను మరియు పర్యావరణ కాలుష్యం తక్కువగా ఉంటుందని రైతులకు వివరించడం జరిగింది.2- 4 %ఎశ్రీ% లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు.అలానే ఒక బస్తా యూరియాలో ఎంత అయితే నత్రజని పోషకం ఉంటుందో అంతే నత్రజని పోషకం 1/2 లీటరు నానో యూరియా ద్వారా లభిస్తుందని తెలియజేశారు.అలాగే యూరియాని ఒకేసారి కాకుండా పంటలో దఫ దఫాలుగా వేసుకోవాలని సూచించారు.నానో యూరియాని అన్ని రకాల పురుగుమందులతో కలిపి పిచికారి చేసుకోవచ్చని తద్వారా పంట పెట్టుబడి తగ్గుతుంది అని వివరించారు. ఆయిల్ పాము పంటను సందర్శించి రైతులకు మన మండలంలో పామాయిల్ విస్తీర్ణాన్ని పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే సాయిదీక్షిత,వ్యవసాయ విస్తరణ అధికారి టి జిష్ణు,ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీలక్ష్మీ,రైతులు పాల్గొనడం జరిగింది.

## కక్షీ దారుల సంతృప్తే న్యాయవాదులకు సంతోషదాయకం కావాలి



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ఐఏఎల్ స్టడీ సర్కిల్లో మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ కక్షీ దారుల సంతృప్తే న్యాయవాదులకు సంతోషదాయకంగా ఉండాలని హైకోర్టు విశ్రాంతి న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ న్యాయవాదులకు పిలుపునిచ్చారు. మధిరలోని రీక్రియేషన్ క్లబ్లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్ (ఐఏఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవాదుల శిక్షణా తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్ ఇన్ క్రిమినల్ కేసెస్,ప్రొఫెషనల్ ఎథిక్స్ అను అంశాలపై ఉపన్యసించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో న్యాయవాదులు ఫీజులే ప్రధానంగా పనిచేస్తున్నట్లు కనిపిస్తుందని దానికంటే క్లైంట్ ముఖం మీద కనపడే సంతృప్తే 10 రెట్ల ఫీజుతో సమానమన్నారు. ప్రస్తుతం న్యాయం కాస్టలీగా మారిందని సామాన్యుడు సుప్రీంకోర్టు మెట్లెక్కే పరిస్థితి లేదన్నారు.ప్రజాస్వామ్యంలో శాసన సభ, న్యాయవ్యవస్థ ,కార్యనిర్వహక శాఖలలో ఎవరి పాత్ర వారికే ఉంటుందని ఒకరి పాత్రలోకి మరొకరు చొచ్చుకపోకూడదు అన్నారు. శాసనసభలో ఆమోదం పొంది వచ్చే చట్టాలు ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలని లేని యెడల ప్రజల నుంచి తిరుగుబాటు వస్తుందన్నారు. రాజ్యాంగంలో సూత్రాలను శాసనసభలో చేసే చట్టాలు పుల్లంగించినప్పుడు న్యాయ వ్యవస్థ కచ్చితంగా న్యాయ సమీక్ష చేయాల్సిందేనన్నారు. న్యాయ సమీక్ష అధికారం కోర్టులకు లేనప్పుడు న్యాయ వ్యవస్థ యొక్క రూపం ప్రజాస్వామ్యంలో కనుమరుగైపోతుందన్నారు. కంప్యూటర్ కాలంలో కూడా భారతదేశంలోని ప్రజలు కోర్టులపై నమ్మకాన్ని పోగొట్టుకోలేదని కొన్ని సందర్భాలలో నిరూపన అయిందన్నారు.ఎప్పుడైతే శాసన కార్యనిర్వాహక శాఖలు న్యాయవ్యవస్థలోకి చొచ్చుక వచ్చి ప్రభావితం చేయాలని చూస్తాయో అప్పుడు ఆ మూడిటి మధ్య ఉన్న సంబంధం తెగిపోతుందన్నారు. న్యాయ వ్యవస్థకు విలువలకు విడదీయరాని బంధం ఉందని నిజాయితీ విలువలకు కట్టుబడి ఉన్న వ్యక్తులను న్యాయవ్యవస్థ నెత్తిన పెట్టుకుందని ఆయన అభిప్రాయపడ్డారు.గతంతో పోల్చితే ప్రస్తుతం యువతరం న్యాయవిద్యను చదవటానికి ముందుకు రావటం హర్షించదగ్గ విషయమన్నారు.ఎంతమంది యువ న్యాయవాదులు న్యాయవృత్తిలోకి వస్తే అంత త్వరగా కేసులు పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మానవ సంబంధాలు విలువలు క్రమేణ దూరమవుతున్న ఈ రోజుల్లో న్యాయవాదులు ఉన్నత విలువలతో అందరికీ స్ఫూర్తిని ఇవ్వాలన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భోజన పంపిణీ కార్యక్రమం

మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాలలైన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల్ సఖి ఆధ్వర్యంలో ఐబీ చౌరస్తాలోని ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర మొహరం సందర్భంగా100 మందికి పులిహోర, బోండా, చట్నీలతో అల్పాహార వితరణ చేసిన లయన్స్ క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమంలో సఖి ప్రెసిడెంట్ నాగుల రూప, సెక్రెటరీ కలీషా, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ బండ శాంకరి, బోర్డు మెంబర్ శివరాణి, లయన్ జ్యోతి, పద్మ ,సుకన్య కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## కెసిఆర్ ను కలిసిన ఉమ్మడి జిల్లా నాయకులు

ఖిల్లా ఘనపూర్ మండల్ జులై 05(మన సాక్షి గొంతుక ):మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ను స్థానిక సంస్థ ఎం ఎల్ సి నవీన్ కుమార్ రెడ్డి తో కలిసి మాజీ మంత్రి నిరంజ న్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ఆరోగ్యం గురించి తెలుసు కున్నారు. నిరంజన్ రెడ్డి మాట్లాడు తూ రాష్ట్ర సాధకులు తెలంగాణ అభివృద్ధి ప్రదాత మాకు మార్గదర్శకులు కేసీఆర్ అని వారి నాయకత్వం మాకు ప్రజలకు శ్రీరామరక్ష అని కొనియాడారు కార్యక్రమం లో మాజీ ఎం ఎల్ఏ లు గువ్వల బాలరాజు జై పాల్ యాదవ్ మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్రెడ్డి తదితరులు న్నారు.



## మెదక్ ఎంపీ రఘునందన్‌రావును పరామర్శించిన బీజేపీ నేత అందే బాబయ్య

హైదరాబాద్, జూలై 5:మన సాక్షి గొంతుకఇటీవల కాలికి శస్త్రచికిత్స చేసిన మెదక్ లోక్‌సభ సభ్యులు రఘునందన్ రావును బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య శుక్రవారం హైదరాబాద్‌లో పరామర్శించారు.ఎంపీ నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజల్లోకి రాగలగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎంపీకి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బీజేపీ యువనేతలు పసుపుల ప్రశాంత్, బోయ కురుమయ్య, యాదయ్య, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

## ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదోళ్ల సొంతింటి కల సాకారం



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర పట్టణంలో ట్యాంకుబండు విస్తరణ పనులకు శంకుస్థాపన అనంతరం పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ చేయనున్న మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నేరవేర్చటం,అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అన్నారు.ఈరోజు మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి నరసింహారావు మాట్లాడుతూ మధిర నియోజకవర్గ ప్రజల 10 సంవత్సరాలకలను సాకారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రేపు మధిర పట్టణంలో పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు మధిర, బోనకల్,ఎరుపాలెం గ్రామాల పేదలకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ ప్రణాళిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేయనున్నారు.మధిర నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న మల్లు భట్టి విక్రమార్క పేదింటి కల నెరవేర్చటం కోసం రేపు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయనున్నారు.కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన అనతికాలంలోనే పేదలకు తగిన న్యాయం చేసిందని అన్నారు.ఇవే కాక ఎన్నో ప్రజారంజక పథకాలతో పేదలకు సాయం అయితుందని అన్నారు.కావున రేపు ఉదయం ఇళ్ల పట్టాల పంపిణీ, ట్యాంక్ బండ్ విస్తరణ కార్యక్రమంలో మధిర,బోనకల్, ఎరుపాలెం మండలాల నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు నిడమనూరు వంశీకృష్ణ అనుబోలు కృష్ణారావు,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గాంధీ,తలుపుల వెంకటేశ్వర్లు, సంపసాల రామకృష్ణ, ఎరుపాలెం మండల మైనార్టీ నాయకులు జానీ పాషా, మైలవరపు చక్రి మొదలగువారు పాల్గొన్నారు.

# నేడు రాజేంద్రనగర్‌లో సీఎం పర్యటన

## హరితహారం, వనమహోత్సవానికి రేవంత్ రెడ్డి




రాజేంద్రనగర్, జూలై 5 (మన సాక్షి గొంతుక):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈరోజుఅనగా (జూలై 6, ఆదివారం) ఉదయం 10:30 గంటలకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్‌లో జరగనున్న హరితహారం, వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చాడు.మాజీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మాజీ జడ్పిటిసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, పీఎసీసీ చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డు సభ్యులు, పార్టీ పదాధికారులు, సీనియర్ నాయకులు, మీడియా ప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు అందరూ నిర్దేశిత సమయానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరాడు.సమయపాలన పాటిస్తూ, ఉదయం 10:30కి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అందరూ చేరాలని స్పష్టం చేశాడు.

## బాసర ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించిన మందమర్రి మోడల్ స్కూల్ విద్యార్థులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 05.ఐఐఐ టి బాసర 2025ప్రవేశాలలో పీఎంఎస్ ఎచ్ ఆర్ ఐ మందమర్రి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. మొదటి దశ లోనే 5గురు విద్యార్థులుసిహెచ్.సిరి,అఫ్రీన్, సఫ్రీన్ సోఫియా, ప్రేరణ అశ్విక్ తేజ్‌సీట్లు సాధించారు. ఆ విద్యార్థులకు ప్రిన్సిపాల్ సరాతస్నీమ్,ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.... మంచిర్యాల్ జిల్లా మొత్తం 30 విద్యార్థులు ఐఐఐ టి బాసర కు సెలెక్ట్ కాగా అందులో ఐదుగురు మందమర్రి మోడల్ స్కూల్ విద్యార్థులకు రావడం చాలా గర్వ కారణం అన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ లతో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి డబుల్ గేమ్

-నిరుపేదలకు అండగా ఉంటా మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేగా ఉన్న మంచిరెడ్డి కిషన్ రెడ్డి మంచాల, నోముల, లింగంపల్లి గ్రామాల్లో 96 మంది గూడు లేని నిరుపేదలకు జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు వీడియో గ్రాఫ్ సమక్షంలో లాటరీ విధానం ద్వారా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ఎమ్మెల్యే ఈ కేటాయింపులను రద్దు చేస్తూ కొత్త లబ్ధిదారుల



ఎంపిక ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ క్యాడర్,అనుచరులకు కేటాయించాలని ప్రయత్నిస్తున్నారు.ఈ విషయం తెలిసిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి నోములలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల స్థలానికి చేరుకుని, గతంలో కేటాయించిన లబ్ధిదారులకు పూర్తి మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక సంబంధిత అధికారులను సంప్రదించి, లబ్ధిదారుల హక్కులను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే వారికి మంచినీటి, ఎలక్ట్రిక్ సౌకర్యాలు అందజేసేలా మంచిరెడ్డి అధికారులకు సూచించారు.మంచిరెడ్డి కిషన్ రెడ్డి చొరవతో న్యాయం జరుగుతుందని, స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు అనేక పథకాలు అందాయని వాటిలో భాగమే ఈ డబుల్ బెడ్ రూమ్ లని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చీరాల రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 06 జూలై 2025



### వితంతు, "వికలాంగుల" ఆసరా పింఛన్లను

# హోల్డ్ లో పెట్టుట తగదు

తిరుమలాయపాలెం : సుబ్లేడు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో పాత అప్పుల పేరు మీద రైతులు, కూలీల, పేదల డబ్బులను హోల్డ్ లో పెట్టొద్దని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్ శ్రీ ఎస్ కే మున్నా గారికి వినతి. తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలో రైతుబంధు డబ్బులు పెన్షన్లు వికలాంగు వితంతువులకు వచ్చేటువంటి డబ్బుల్లో పాత అప్పుల పేరు మీద హోల్డ్ లో పెట్టడాన్ని నిరసిస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాలు ఉదేశించి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ రైతు వ్యవసాయం కోసం ప్రభుత్వం రైతుబంధు డబ్బులు వేస్తే వృద్ధుల, వికలాంగులు, వితంతువులకు బతకడం కోసం బ్యాంకు అకౌంట్ లో పడితే ఆ యొక్క డబ్బులను ఓల్డ్ లో పెట్టి ఇబ్బంది పెట్టడం అన్యాయమని ఇప్పటికైనా ఆ చర్యలను మానుకొని ప్రజలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వందల కోట్ల రూపాయలు కార్పొరేట్ సంస్థలు కార్పొరేటర్లకు ప్రభుత్వం దోచిపెడుతున్న బ్యాంకులకు కోట్ల రూపాయలు ఎదగొడుతున్న బడ పెట్టుబడుదారులను పట్టించుకోని ప్రభుత్వాలు పేదల కన్యాయం చేయడం దారుణమని ఇప్పటికైనా మానుకో పోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వశపంగు వీరన్న సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పోలెపొంగు ముత్తయ్య మండల నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు, తంగెళ్ల రమేష్ రైతులు, ఖాతాదారులు, నా ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పూలే దంపతుల చిత్రపటాలను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలి....

బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 5 హైదరాబాద్ శ్రీమతి సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే దంపతుల చిత్రపటాల రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో. సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి విద్యను అందించాలని విద్య లేకపోవడం వల్లనే సమాజం వెనుక పడిపోయిందని 19వ శతాబ్దాలలో గుర్తించిన పూలే దంపతులు మురికి వాడల్లోని పిల్లలకు విద్యను అందించాలనే సంకల్పంతో ముఖ్యంగా జనాభాలో సగభాగమైన మహిళలకు విద్యను అందించడంలో పూలే దంపతులు పోషించిన పాత్ర అద్వితీయమైనదని నాటి చాందసవాదులు మహిళలకు విద్యలు అందించడం నేరంగా పరిగణించి పూలే దంపతులను తీవ్ర అవమానాలకు గురి చేసినప్పటికీ వెనకడుగు వేయకుండా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ముఖ్యంగా మహిళలకు విద్యలు అందించడంలో వితంతు పునర్వివాహం చేయడంలో వారు చూపిన సాహసం మహోన్నతమైనదని అలాంటి వారి చిత్రపటాల అన్ని ప్రభుత్వాల కార్యాలయాల్లో ముఖ్యంగా పాఠశాలల్లో ఏర్పాటు చేయడం ద్వారా వారిని గౌరవించుకున్నట్టుగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అగ్రవర్ణాల వారు కూడా తమ కుటుంబంలోని మహిళలకు చదువు చెప్పించేందుకు నిరాకరించి చదువుకోవడం పెద్ద నేరమని భావించి పూలే దంపతులను నిరాశ పరచడమే కాకుండా వారిని మానసికంగా శారీరకంగా అనేక అవమానాలుకు గురి చేశారని అయినప్పటికీ మొక్కఓని ధైర్యంతో తమ యావత్ జీవితం మహిళా విద్యాభివృద్ధి కోసమే కృషి చేసిన మహనీయుల చిత్రపటాలను స్వాతంత్రం వచ్చి 8 దశాబ్దాల తర్వాత కూడా ప్రభుత్వ కార్యాలయంలో లేకపోవడం దురదృష్ట కరమని ఇప్పటికైనా జరిగిన తప్పును తెలుసుకొని ప్రభుత్వాలు లెంపలు వేసుకుని తక్షమే పూలే దంపతుల చిత్రపటాలను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ప్రైవేటు కార్యాలయాల లోనూ పెట్టే విధంగా జీవో తేవాలని ఆయన డిమాండ్ చేశారు



### బిజెపి రాష్ట్ర అధ్యక్షున్ని సన్మానించిన ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసిరాజు

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 5 హైదరాబాద్ భారతీయ జనతా పార్టీ సీనీయర్ నాయకులు నమ్ముకున్న సిద్ధాంతము కోసం పాటుపడే క్రమ శిక్షణ కలిగిన ఏబీవీపీ నాయకులు తెలంగాణా రాష్ట్ర బిజెపి అద్యక్షులు గా ఏన్నికై శనివారం ప్రమాణా స్వీకరం చేసిన నారాపురాజు రామచంద్ర రావుని కలసి వారికీ శు భాకాంక్షలు తెలిపి సన్మానించిన బిజెపి సినీయర్ ఎస్సీ మోర్చా వరంగల్ జిల్లా ప్రదాన కార్యదర్శి మాదాసురాజు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఇబ్రహీంపట్నం సేసన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యుటర్ వెధిరే వేణు గోపాల్ రెడ్డికి అభినందనలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సే సన్స్ కోర్టు 15వ అదనపు పబ్లిక్ ప్రాసి క్యూటర్ (ఏ పిపి) గా నియమితులైన వెదిరే వేణు గోపాల్ రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపిన మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలిబుగ్గరాములు ముదిరాజ్,మంచాల వ్యవసాయ సహకారబ్యాంక్ మాజీ చైర్మన్ మొద్దుసికిందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంబాలబుగ్గ రాములు ,దండు హన్మంత్ రెడ్డి, మాధగోని జంగయ్య గౌడ్ ,మైనార్టీ నాయకుడు యండి అయ్యూబ్ తదితరులు పాల్గొన్నారు.




### ఎం ఆర్ పి ఎస్ జెండా గద్దెకు భూమి పూజ

## చేసిన నద్దునూరి రఘు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 5 హైదరాబాద్ ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామపంచాయతీ సెంటర్ లో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె కు భూమి పూజ చేసిన నద్దునూరి రఘు మాదిగ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఎత్తి మాదిగల ఆత్మగౌరవం చాటాలని పిలుపునిచ్చిన ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండలం అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల్ ఉపాధ్యక్షులు కలకోటు రాజేష్ మాదిగ కటాక్షపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు దామెర రాజు మాదిగ మాజీ అధ్యక్షులు ఉప్పరి మొగిలి మాదిగ మామిడి కుమార్ మాదిగ జాను కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



### మృతుడి కుటుంబానికి

# ఆర్థిక సహాయం

మన సాక్షి గొంతుక /మల్యాల మల్యాల కేంద్రానికి చెందిన రుద్రవేణి రాకేష్ గత నెల 13న అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది ,అతనికి భార్య ఒక కూతురు ఉన్నారు.వారు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మిత్రులు యంగ్ రైసర్స్ యూత్ (పెద్దమ్మవాడ) సభ్యుల సహకారం తో సమకూర్చిన 17,000/- మరియు అలాగే మన నేస్తం హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ మల్యాల మండలం వారు ఒక నెలకు సరిపడే నిత్యావసర సరుకులను వారి భార్యకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసర గణేష్(ఆర్మీ),సంకర జయసూర్య,ఐతరవేణి మహేష్,అరెల్ల రంజిత్,గడుగు రఘు,అనురూథ్,రాగొాల కుమార్, మ్యదారి లవన్,కొక్కుల వేణు,అరే సతీష్,గుర్రం బన్నీ,కాలికంటి వెంకటేష్,పొన్నం శివ,ముస్కేం నాగరాజు తదితరులు పాల్గొన్నారు





### పెంబర్తి పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం

# నూతన కమిటీ ఎన్నిక

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని పెంబర్తి గ్రామ శ్రీ వెంకటేశ్వర పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం నూతన కార్యవర్గ సభ్యులు మరియు నూతన అధ్యక్షున్ని శనివారం ఎన్నుకోవడం జరిగినది.నూతన అధ్యక్షునిగా కోరె మల్లేశం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన డైరెక్టర్లుగా బైరి కిషన్,గుజ్జుల సంపత్,బండ భాస్కర్,బండ సత్తయ్య,బంద్రు సత్తయ్య,బంద్రు సిద్ధులు,ఆత్మకూరి నరేందర్,దేవరబోయిన బాలకృష్ణ,బైరి శ్రీనివాస్,నిడిగొండ శంకర్ లను ఎన్నుకోవడం జరిగింది.

## ఎస్సై కమిషనర్ లకు ఘన సన్మానం





మన సాక్షి గొంతుక కోరుట్ల జులై 5: కోరుట్ల నూతన ఎస్సైగా శుక్రవారం భాధ్యతలు చేపట్టిన ఎస్సై చిరంజీవిని , మున్సిపల్ కమిషనర్ రవీందర్ లను శనివారం సీనియర్ జర్నలిస్ట్ బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ శాంతిభద్రతలు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ ,బద్ది మురళి, నాయకులు నల్ల మల్లేష్ రెడ్డి, మేదరి లక్ష్మణ్, కొంతం నవీన్, సామల వేణుగోపాల్ మరియు తదితరులు పాల్గొన్నారు.



### ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం 9న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బంద్ ను జయప్రదం చేయండి

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం: ఉపాధి హామీ చట్టరక్షణ కోసం 9న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బందును జయప్రదం చేయాలని శనివారం మొగుళ్ళ వంపు ఉపాధి హామీ కూలీలతో కలిసి సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య, కమిటీ సభ్యురాలు పుష్ప మాట్లాడుతూ.. ఎర్ర జండా పోరాటంతో గ్రామీణ పేదల కోసం వచ్చిన ఉపాధి హామీ చట్టం, కరువులో పేదల కడుపులు నింపుతుంది. అన్ని వర్గాలకు పేదలకు అండగా వున్నా చట్టాన్ని కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం ఓర్వలేక ఎలాగైనా ఉపాధి హామీ చట్టాన్ని తీసి వేయాలని కుట్రతో అనేక మార్పులు చేసింది. బడ్జెట్ 2లక్షల 5%వా%వేల కోట్ల నుండి కేవలం 86 వేల కోట్లకు తగ్గించింది. సకాలంలో డబ్బులు రావడంలేదు, పేస్లిప్పులు ఇవ్వడం లేదు, 2పుటలు పోటోలు దింపాలని వచ్చింది. పనులు తగ్గించడం జరిగింది. పలితంగా అందరికి పని చెప్పే పరిస్థితి లేకుండా పోయింది. గతంలో కూలీలకు ఆసరాగా వున్నా అవకాశాలు తీసివేయడం (ప్రయాణ చార్జీలు గడ్డపార మొన డబ్బులు వాటర్ బిల్లులు ). ఉపాధి హామీ చట్టానికి ఇటీవల మరో దెబ్బ బిజెపి వేసింది. తొలి 6నెలల్లో 60 శాతం తం మించి నిధులు ఖర్చు చెయ్య వద్దని రాష్ట్రలకు కేంద్రం సర్కులర్ జారిచేసింది .దీనివలన కూలీలకు ఇంక పనులు తగ్గే అవకాశం వుందని, దీనివలన ఉపాధి హామీకీ మరింత ప్రమాదం ఏర్పడింది. ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడం కోసం జూన్ 9న జరిగే దేశ వ్యత్త గ్రామీణబంద్ లో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని బిజెపి మెడలు వంచి చట్టాన్ని నిల బెట్టు కోవాలని ఈ సందర్బంగా కూలీలకు పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంజుల తదితరులు పాల్గొన్నారు.



### గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ పై అనుచిత

## వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్ద రామచందర్

మనసాక్షి గొంతుక న్యూస్ : మందమర్రిఉడ్నాల కొమురయ్య. చెన్నూరు ఎమ్మెల్యే గనుల కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవాస్తవాలైన ఆరోపణలు చేస్తూ నిరంతరం అవాకులు చవాకులు టిఆర్ఎస్ నాయకులు మాట్లాడితే ఊరుకునేది లేదు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామచందర్ ఉట్నాల కొమురయ్య. మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మంత్రి గడ్డం వివేక్ అవినీతికి ఆమడ దూరంలో ఉంటాడని హయాంలో అవినీతి జరగనివ్వడని తెలిపారు. టిఆర్ఎస్ నాయకులు ఆరోపించినట్లుగా మందమర్రి పట్టణంలో రైతులకు యూరియా కొరత లేదని ఫెర్టిలైజర్ షాపుల్లో నిల్వలు సరిపడా ఉన్నాయని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని తొమ్మిది రోజుల్లో రాష్ట్రంలోని రైతులందరికీ ఎకరాలతో సంబంధం లేకుండా రైతు భరోసా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇవన్నీ చూస్తూ కూడా గనుల శాఖ మంత్రి గడ్డం వెంకటస్వామిని ప్రభుత్వాన్ని విమర్శించడం టిఆర్ఎస్ పార్టీ వాళ్ళది అవగాహన లేమి తనమని ఇకముందు మంత్రి గారిపై ఎలాంటి నిరూపించలేని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కమల మనోహర్రావు ఎక్స్ ఎంపీటీసీ రాజయ్య దుర్గం కుమార్ ఎండి తాజ్ పాల్గొన్నారు



## పార్టీని బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-రాబోయే స్థానిక ఎన్నికల కోసం ప్రతి ఒక్కరు సిద్ధం కావాలి

జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు జిల్లా కార్యదర్శి గ్యార మల్లేష్ అసెంబ్లీ అధ్యక్షులు వంగాల కృష్ణ ప్రసాద్

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశాల మేరకు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు ఆదేశానుసారంగా ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు వంగాల కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం ఇబ్రహీంపట్నంలో ఈరోజు కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గ్యార మల్లేష్ పాల్గొని మాట్లాడుతూ.. పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ పని చేయాలని, రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాలపల్లి శాంత , అసెంబ్లీ ఇన్చార్జి ధార యాదగిరి,అసెంబ్లీ ఉపాధ్యక్షులు గుండె శ్రీనివాస్ , కొండు రఘుపతి, మచ్చ మహేందర్, బిఎస్పి నాయకులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు సీసీ రోడ్లు మంజూరు చేయాలి...

### బహుజన సామాజిక కార్యకర్త సురేష్ బాబు...

మన సాక్షి గొంతుక/ తోరూర్ జులై 5.తొర్రూరు మున్సిపాలిటీ కమిషనర్ గా విచ్చేసిన వక్కాల శ్యామ్ సుందర్ ని బహుజన సామాజిక కార్యకర్త లు సురేష్ బాబు, ధారావత్ సంతోష్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో పలు సమస్యలపై వారికి వివరించడం జరిగింది.గత 3 సంవత్సరాలుగా 5 వ వార్డు లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు సీసీ రోడ్లు వేయాలనీ విద్యార్థులు,విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నప్పటికీ పాలకులు సీసీ రోడ్లు వేయకుండా వర్షాకాలం లో బురదమయంగా మారుతున్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని , తక్షణమే సీసీ రోడ్లు మంజూరు చేయించి కళాశాల విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు.

## క్రాంతి నగర్ కాలనీలో వేగంగా రోడ్డు పనులు రెండో విడత ప్రారంభం



మనస్సాక్షి గొంతుక /తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్/పెల్లిమెల్లి సురేష్ ...నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని క్రాంతి నగర్ కాలనీలో గత ఆరు సంవత్సరాల నుంచి ప్రజల బాధలు పట్టించుకునే నాయకుడే కరువయ్యాడు. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి చొరవతో 250 మీటర్ల సిసి రోడ్డు సాంక్షన్ చేపించి రోడ్డు పనులకు ప్రారంభించడానికి కాలనీలో పలు రోడ్లని సమీక్షించిన నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 1వ డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నవీన్ ,1వ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ గంజి ప్రభాకర్ ,బుగ్గారెడ్డి వంశీ, కృష్ణ చైతన్య, రాజసూర ,హరిబాబు,జగన్ రెడ్డి ,శ్రీధర్ అఖిల్,కిషోర్ ,నవీన్ , పాల్గొన్నారు.

## వెదిరి వేణుగోపాల్ రెడ్డికి అభినందనల వెల్లువ



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:జిల్లా సెషన్స్ కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన ఆరుట్ల గ్రామానికి చెందిన వెదిరే వేణుగోపాల్ రెడ్డి ని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు హన్మంత్ రెడ్డి, ముచ్చర్ల వెంకటేష్ యాదవ్, అనిరెడ్డి కరుణాకర్ రెడ్డి, అనిరెడ్డి మహేందర్ రెడ్డి, గుడ్డిమల్ల చంద్రయ్య, మార సురేష్, కరుణాకర్ ,పాండాల శ్రీనివాస్ తదితరులున్నారు.

# మంచిరెడ్డి పై కాంగ్రెస్ నాయకులు ఫైర్

-మల్ రెడ్డి రంగారెడ్డి ని విమర్శించే స్థాయి మంచిరెడ్డిది కాదు

-నియోజకవర్గ అభివృద్ధి ని చూసి ఓర్వలేక ఎమ్మెల్యే పై అవాక్కులు

-నోటికొచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకోము ఖాబార్దార్.



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పై చేసిన విమర్శల పై ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజలకోసం పనిచేసే నాయకున్ని విమర్శించటం సరికాదన్నారు. 15 సంవత్సరాలుగా చేయని అభివృద్ధి 15 నెలలో చేస్తుంటే మంచిరెడ్డి కి కళ్ళు కనబడటం లేదా అని మండిపడ్డారు.మంత్రి పదివికి అన్ని అర్హతలు ఉన్నాయి కాబట్టే మల్ రెడ్డికి మంత్రి పదవి కావాలని అడుగుతున్నారు, నీలాగా దొంగతనంగా ఓట్లు వేయుంచుకొని గెలవలేదు కదా, మల్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అభివృద్ధి కోసం మంత్రి పదవి అడుగుతున్నారు. ఎవరికీ ఏ కష్టం వచ్చిన వెంటనే స్పందించే నాయకుడు మల్ రెడ్డి అని అన్నారు.వందల కోట్ల (%నవీణాూ%) హెచ్ఎండిఏ నిధులతో మున్సిపాలిటీలను అభివృద్ధి చేస్తున్నాడు.లింగంపల్లి లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేద ప్రజలకు ఇవ్వాలన్నదే ఎమ్మెల్యే గారి ఆలోచన, నిర్మించిన ఇండ్లలో డ్రైనేజి కానీ,ఎలక్ట్రిషన్ ఇవ్వలేదు అసంపూర్తిగా నిర్మించారు.. మల్ రెడ్డి డబుల్ బెడ్ రూమ్ పై ఆరా తీసి 30 లక్షల నిధులు కేటాయించారు. 30 లక్షలకు టెండర్ అయిపోయింది. అన్ని సదుపాయాలతో రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేద వారికి డబుల్ బెడ్ రూమ్ లు కేటాయిస్తామని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ప్రకటించారు. నీకు చిత్తశుద్ధి ఉంటే ని హయాంలోనే ఎందుకు పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదు, నియోజకవర్గం లో ఒక్కరికి అయినా డబుల్ బెడ్ రూమ్ వచ్చిందా, మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్యమంత్రి తో కొట్లాడి నియోజకవర్గంకి 5000 ఇందిరమ్మ ఇండ్లను తీసుకొచ్చారు... రాష్ట్రంలో మరే నియోజకవర్గం కి 5000 ఇండ్లు కేటాయించలేదు, అది మల్ రెడ్డి రంగారెడ్డి పని తీరు, ప్రజలకు అందుబాటులో ఉండటం లేదంటూ అసత్యలు చెప్పటం కాదు.. నీకు వీలుంటే తొర్రూర్ క్యాంపు కార్యాలయం, ఇబ్రహీంపట్నం ప్రజాభవన్ దగ్గరికి వచ్చి చూడు తెలుస్తుంది. ప్రజలను కలుస్తుండో లేదో...పేద వాడు తెల్ల చొక్కా వేస్తేనే భరించలేని నువ్వు పేదవారిని అక్కున చేర్చుకునే ఎమ్మెల్యే గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు.నీ హయాంలో నీ అండదండలతో నీ అనుచెరులు, బినామీలు సృష్టించిన భూదాహం ప్రజలు ఇంక మరువలేదు మంచిరెడ్డి... నువ్వు ని కొడుకు ఇద్దరు నియోజకవర్గం లో అందినకాడికి దోచుకున్నారు...ఇంకో సారి మా మల్ రెడ్డి రంగారెడ్డి గారి గురించి మాట్లాడితే ఖబర్దార్ అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ జడ్పీటీసీ భూపతిగల్లా మహిపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, ఏదుల పాండురంగారెడ్డి, రాచర్ల వెంకటేశ్వర్లు, మంకాల దాసు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మొహరం అల్లా దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి... న్యాతకానీ ప్రదీప్





మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 5 హైదరాబాద్ మొహరం పీరీ ల పండుగను పురస్కరించుకొని జామా మసీద్ సమీపంలో అశుర్కాన హుస్సేన్ అలంను కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్ న్యాతకానీ ప్రదీప్ సందర్శించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు అల్లా దయతో పరకాల నియోజకవర్గ ప్రజలు కలకాలం సంతోషంగా ఉండాలని నియోజకవర్గం అభివృద్ధి దిశగా మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ న్యాతకాని ప్రదీప్ సుస్మిత లక్కర్స్ రమేష్ వంగేటి బిక్షపతి అల్లం యాకన్న అల్లం లక్ష్మణ్ ధారబోయిన అర్జున్ చరణ్ సోనా బన్నీ తదితులు పీర్ల పండుగలో పాల్గొన్నారు.